## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం ఏప్రిల్ 29 (మన ప్రజా ప్రతినిధి ):**లోకకల్యాణం కోసం దేవస్థానం (29.04. 2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేష పూజలను జరిపిం చనున్నది.ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్ర స్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలు వీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది.ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజు డైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు,ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన చేగుంట ఎస్సై శ్రీ చైతన్య రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 29:**మెదక్ జిల్లా చేగుంట లోసైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ ఆదేశాను సారం చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాం బాబు,ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు,వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలు, ఎవరు ఏమి ఫోన్ చేసినా, ఓటిపి చెప్పకూడదని, బ్యాంకు నుంచి ఫోన్ చేసినాము, మీకు జాబ్ వస్తది, మీరు ముందుగా ,మాకు కొన్ని డబ్బులు కట్టమని చెపుతారు, ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పారు ఎవరైనా సైబర్ నేరాలకు మోసపోతే, అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు కానీ , 1930 కు కానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు,ఈ కార్యక్రమం లో ఎస్ ఐ శ్రీ చైతన్య రెడ్డి,బిక్య నాయక్ ఎస్ ఐ 2, ఏఎస్ఐ రాంబాబు, రవీందర్,కానిస్టేబుల్, వెంకటేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు,

## అత్యంత వైభవోపేతంగా సాయినాథుని 24వ వార్షికోత్సవ సంబరాలు !




**( సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్:: మన ప్రజా ప్రతినిధి :** మేళ్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా దేవాలయంలో ఘనంగా 24వ వార్షికోత్సవ సంబరాలను నిర్వహించారు .ఆలయ చైర్మన్ కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ మాట్లాడుతూ ఉదయం 5 గంటల 15 నిమిషాలకు కాగడహారతి, 6 గంటలకు పంచామృత అభిషేకం, 9 గంటలకు లక్ష మల్లెపూల పుష్పార్చన, 11 గంటలకు అన్నపూర్ణ సమేత విగ్నేశ్వర స్వామి శాంతి ,కళ్యాణ మహోత్సవం, 12 గంటలకు మధ్యాహ్నం హారతి, అన్న ప్రసాదములను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు రాఘవ శర్మ ,గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలు ఆపలేరు



**(సూర్యాపేట జిల్లా)// హుజూర్నగర్::మన ప్రజా ప్రతినిధి:** నేరేడు చర్ల బీసీ విద్యార్థి సంఘాల పిలుపుమేరకు ఈరోజు నిర్వహించబడే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం కాకుండా అక్రమ అరెస్టులతో ఆపాలనుకోవడం సిగ్గుచేటు అని హుజూర్నగర్ నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ కొమ్రరాజు వెంకట్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నియోజక వర్గానికి ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని ,బిసి గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, బీసీ వసతి గృహాలలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు నిర్మించాలని వసతి గృహాలను కలెక్టర్ ఆఫీస్ కు అనుసంధానం చేసి ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వారి వెంట నేరేడుచర్ల పట్టణ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ గూడ వినయ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు పగిళ్ల వీరబాబు పాల్గొన్నారు.

## ఉమ్మడి పీఏ పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్లో డాన్స్ స్కూల్ ప్రారంభోత్సవం



**మన ప్రజాప్రతినిధి//దేవరకొండ నియోజకవర్గం:**తేదీ -29-04-2025 మంగళవారం రోజున ఉదయం గంటలు 11-30 నిమిషాలకు గౌర నర్సింహులు ఎస్సై గుడిపల్లి చేతుల మీదుగా ఎస్పీ డాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువు తో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు అవసరం అన్నారు, ఈ క్యాంప్ నిర్వహిస్తున్న డాన్స్ మాస్టర్ జై చరణ్ ఇంటర్ లో 906 మార్కుల తో కాలేజ్ టాపర్ అయినందుకు అభినందించారు, ఈ కార్యక్రమంలో మాస్టర్ ఫాదర్ %ఎవీజో% అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్లపల్లి కృష్ణయ్య,స్థానిక యూత్ సతీష్ గారు,ఎర్ర యాదగిరి, ఎస్కే అక్బర్, సోమయ్య, రియాజ్, నరేందర్, మధుకర్ రెడ్డి, కోమల రమేష్, తది తరులు పాల్గొన్నారు.

## యజమాని అని అంటూ మేసేజ్ చేసి కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్థుడి అరెస్టు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**యజమాని పేరుతో మేసేజ్ చేసి కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్థుడిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ పోలీసులు గత రాత్రి అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ డి.ఎస్పీ సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్ వివరాలను వెల్లడిస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రతాప్ ఘడ్ జిల్లాకు చెందిన నిందితుడు ప్రదీప్ కుమార్ (39) హన్మకొండ పట్టణం లోని ప్రముఖ హచరీస్ సంస్థలో పనిచేస్తున్న గుమాస్తాకు గత నెల 19 వ తేదిన ఒక గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుండి నేను మీ యజమానిని ఇది నా కొత్త ఫోన్ నంబర్ అని ఈ నంబర్ సేవ్ చేసుకోమ్మని సదరు సంస్థ గుమాస్తా వాట్సప్ మేసేజ్ పంపియడంతో తన యజమాని నంబర్ భ్రమ పడిన సంస్థ గుమాస్తా మేసేజ్లోని నంబర్ను తన ఫోన్లో సేవ్ చేసుకున్నాడు. మరుసటి రోజున గుమాస్తా తాను సేవ్ చేసుకున్న నంబర్కు ఫోన్ చేయగా నేను మీటింగ్లో వున్నాను తరువాత చేస్తాను అని సైబర్ నేరగాడు సమాధానం ఇచ్చాడు. అనంతరం మరుసటి రోజున గుమాస్తా సేవ్ చేసుకున్న నంబర్ నుండి నిందితుడు చేయడంతో తన యజమాని ఫోన్ చేస్తున్నాడు అనుకొని ఫోన్ లిఫ్ట్ చేయడంతో, ఎక్కడ వున్నావు అని అడిగి తన బ్యాంక్ లావాదేవీలను తదితర వివరాలను అడిగి తెలుసుకోని, ప్రస్తుతం వున్న బ్యాంక్ బ్యాలెన్స్ నుండి తను చెప్పిన ఆకౌంట్కు డబ్బును ట్రాన్సుర్ చేయమనడంతో ఫోన్లో మాట్లాడేది తన యజమానిగా భావించిన సదరు సంస్థ గుమాస్త నిందితుడు చెప్పిన బ్యాంక్ అకౌంట్కు రెండు దఫాలుగా మొత్తం ఒక కోటి 68లక్షల రూపాయలను బదిలీ చేశాడు. మరోమారు నిందితుడు ఫోన్ చేయడంతో నిందితుడి మాట తీరును తప్పుపట్టి గుమాస్త అనుమానంతో తన సంస్థ యజమానికి సంబంధించిన వ్యక్తిగత నంబరు ఫోన్ చేయడంతో అసలు విషయం బయట పడటంతో కంగుతిన్న సంస్థ యజమాని,గుమాస్తా తాము సైబర్ నేరగాడి చేతి మోస పోయినట్లుగా గుర్తించి వెంటనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీ వినియోగించుకోని సైబర్ క్రైమ్ పోలీసులు సైబర్ నేరగాడిని అరెస్టు రిమాండ్కు తరలించారు. నిందితుడి పట్టు కోవడంలో శ్రమించిన సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ యాసిన్, ఎస్.ఐ లు చరణ్, శివ, కానిస్టేబుళ్ళు శివ, జహూర్ ను డి.ఎస్పీ అభినందించారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలి

**సాగునీటి పారుదల శాఖ అధికారులకు ప్రభుత్వ స్థలాల జాబితాను వెంటనే అందజేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేసే ప్రభుత్వ స్థలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**

**అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్లు**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**నగరం లోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతి పాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగు నీటిపారుదల,కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌదలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే.రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు,జిడబ్ల్యు ఎం సి కమిషనర్,సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు.అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా బ్లాకుల వారీగా మట్టిని తీసి బయటకు పంపించాల న్నారు. గడువు లోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. చెరువు మట్టిని డంపింగ్ చేసేందుకు నగరం చుట్టుపక్కల ఉన్న అనువైన స్థలాల జాబితాను రెవెన్యూ అధికారులు వెంటనే సాగు నీటి పారుదల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ప్రతిపా దిత ప్రభుత్వ స్థలాల్లో చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయాలన్నారు. జూన్ 15వ తేదీ నాటికి చెరువు పూడికతీత పనులు ఆఖరి గడువుగా ఉన్నందున, గడువులోగా పూడికతీతం మట్టి తరలింపు ప్రక్రియ మరింత వేగవంతంగా సాగాలన్నారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గడువు లోగా భద్రకాళి చెరువు మట్టి పూడికతీత పనులు పూర్తయ్యే విధం గా చర్యలు చేపట్టాలన్నారు. తమ పొలాల్లోకి చెరువు మట్టిని తీసుకెళ్లేందుకు ఆసక్తి ఉన్న రైతులు సాగునీటి పారుదల శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో హనుమ కొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్ సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు,ఈఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి,ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జైలు నుండి బయటకు వచ్చే దొంగల పై నిఘా పెట్టాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్**




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**దొంగతనాలను కట్టడి చేసేందుకు చోరీ కేసుల్లో శిక్ష అనుభవించి జైలు నుండి బయటకు వచ్చే దొంగల పై నిఘా పెట్టాలని కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. మార్చ్ నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న కేసులను సమీక్ష జరిపడం తో పాటు పెండింగ్కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని, కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల ను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్ల ను వ్యక్తి గతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితి గతులను అరా తీయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో సిసి కెమెరాలు కీలకంగా నిలుస్తున్నాని ఇందుకు గాను పోలీస్ స్టేషన్ పరిధిలో కెమెరా పని తీరుపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కొత్త సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, పోలీస్ స్టేషన్లో పని చేసే మహిళా సిబ్బందితో అన్ని రకాల విధుల్లో రాణించే విధంగా వారిని ప్రోత్సహించడం తోపాటు మహిళా సిబ్బందిలో స్టేషన్ అధికారులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని జాతీయ స్థాయిలో గుర్తింపు అవార్డులు తీసుకొచ్చే విధంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ ఉండాలని రేయి పగలు ప్రజల కోసం పనిచేయాల్సి ఉంటుందని పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే పోలీసు అధికారులకు రివార్డులు అవార్డులు ఉంటాయని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ లు రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, జనార్దన్, జనగాం ఏఎస్పీ చ్కెతన్య, ఏ.ఎస్పీ మనాన్భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## 63 సంవత్సరాల వృద్ధురాలికి ఆపరేషన్ సక్సెస్

**-యశోద హాస్పిటల్ సికింద్రాబాద్**

**వైద్య అధికారి డాక్టర్ కిరణ్**




**మన ప్రజా ప్రతినిధి//యాదాద్రి భువనగిరి జిల్లా:**యదాద్రి భువనగిరి జిల్లా హెూటల్ సంకల్ప కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ కె.ఎస్ కిరణ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ...భువనగిరి మండల వడాయి గూడెం గ్రామానికి చెందిన శెట్టి ఐలమ్మ (64)అనే మహిళకు తలలో పెద్ద గడ్డతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ.. .మార్చి 9వ తారీఖు 2005న ఉదయం 9 గంటల నుండి దాదాపు మూడు గంటల పాటు ఆమెకు నాలుగు చేతులు,కాళ్ళు అచేతనంగా స్పందించి కుండా అయిపోయి మూత్ర నాల సమస్యలు, తీవ్ర ఇబ్బందులతో యశోద హాస్పటల్ సికింద్రాబాద్ రావడం జరిగింది.ఇట్టి పరిస్థితుల్లో ఉన్న మహిళకు వెంటనే మేము ఆమెను ఎమ్మారై బ్రెయిన్ చేయగా ఎడమ ఫ్రంటల్ ప్రాంతంలో అనూహ్యంగా 6X4,6x6 సెంటీమీటర్ పరిమాణం లో ఒక పెద్ద యాక్సియల్ మాస్" ఉంది. (ఎస్.ఎన్.డి, ఈ.ఎస్. బి ఏం.ఆర్) వైద్య పరీక్షలు నిర్వహించి స్పెక్ట్రోస్కోపీలో ఫలితాలు మెని జియోయాను సూచించారు.డాక్టర్ కిరణ్ ఎం ఎస్,ఎం హెచ్, ట్యూమర్ స్పెషలిస్ట్, యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది. మేము వెంటనే అది ఎడమ చేసి ఫ్రంటల్ మెనిందోయాగా గుర్తించి ఎస్ ఓ సీ మొత్తం తొలగించాలి అని నిర్ణయించారు. దీనితో పాటు ఎడమ ఫ్రంటూ టెంపోరల్ టెంపోరల్ క్రానియాట మీ చేసి పేషంటును మూడు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. ఆమెకు 11వ తారీఖు హాస్పిటల్ నుండి డిచార్జి ముందు సిటీ స్కాన్ చేయగా ఆమెకు సర్జరీ చేసిన భాగము పూర్తిగా సాధారణంగా ఉంది అని నిర్ధారణ చేశారు. అనంతరం పేషెంట్ శెట్టి ఐలమ్మ మాట్లాడుతూ... నాకు తీవ్రమైన నొప్పితో కాళ్లు చేతులు పని చేయని పరిస్థితిలో వెంటనే యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ కు మా కుటుంబ సభ్యులు తీసుకెళ్లినారు. అక్కడ వెళ్లిన వెంటనే హాస్పిటల్ డాక్టర్లు నాకు ఆరోగ్య నిత్య పలు వైద్య పరీక్షలు నిర్వహించి నా తలలో స్పెక్ట్రోస్కోపీలో క్యాన్సర్ గడ్డను గుర్తించి వెంటనే యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ డాక్టర్లు వారి సిబ్బంది కలిసి రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేసి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారని ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో....

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# జీవించే హక్కును కాలరాస్తున్న ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులు

**పెర్క సునీత, పిఓడబ్ల్యూ విముక్తి అధ్యక్షతన జరిగిన చర్చాగోష్టిలో స్పష్టం చేసిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు.**
**ఆపరేషన్ కగార్ ను ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్.**






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**ఉగ్రభూతం, ఆపరేషన్ కగార్ రెండు కూడ దేశ ప్రజలకు ప్రమాదం అని, అవి జీవించే హక్కును కాలరాస్తున్న అమానవీయమైన దాడులకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైనదని జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. 2025, ఏప్రిల్–28, సోమవారం రోజు సాయంత్రం, దళిత సంక్షేమ భవన్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, కాప్రా, మేడ్చల్లో పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన "జమ్మూలో ఉగ్రదాడి మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న వరుస దాడులపై చర్చా కార్యక్రమం" వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. మానవత్వాన్ని మంట గలిపే ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎం.డి. పాషామియా, టి.కాలేషా ప్రకటించారు. మతం పేరుతో ఉన్మాద ప్రేరేపిత ఉగ్రదాడులు, ఆర్ఎస్ఎస్ ఏజెండాలో భాగమైన ఒకేచట్టం, ఒకేమతం, ఒకే రాజ్యాంగ లక్ష్య సాధనకు మణిపూర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో విద్వేషపూరిత ఘర్షణలు, ఆపరేషన్ కగార్ పేరుతో వరుసగా జరుగుతున్న దాడులు అన్నికూడ కార్పొరేట్ సంస్థల దోపిడీకి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణం అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆపరేషన్ కగార్ పై స్పందిస్తున్నారని, దశాబ్ధాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, క్రొవొత్తుల ప్రదర్శనలు జరిగాయాని, ఆదివాసి ప్రజలను అపరేషన్ కగార్ పేరుతో హతమార్చుడం అప్రజాస్వామికం అని, వెంటనే శాంతి చర్చల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, నగేష్ డిమాండ్ చేశారు. వైధిక బ్రాహ్మణీయ మనువాద కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే జమ్మూలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆదివాసులను, వారికి మద్దతుగా నిలబడిన మావోయిస్టులను కగార్ పేరతో చంపడాన్ని ఖండిస్తూ, వెంటనే శాంతి చర్చలు జరపాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదన్న, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, డిమాండ్ చేశారు. మధ్యభారత దేశంలో 600 సైనిక క్యాంపులు, 7 లక్షల కేంద్ర మిలటరీ బలగాలు గత పదిహేను నెలలుగా ఆదివాసులను, వారి న్యాయమైన, ప్రజాస్వామికమైన 1996 పేసా చట్టం లాంటి అటవీ హక్కుల సంరక్షణకు పాటుపడుతున్న మావోయిస్టులను ఇప్పటిదాకా సుమారు 500 మందిని ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చారని, బుద్ధి జీవులు, మేదావులు, ప్రజలు ఐక్యంగా జీవించే హక్కును నిలబెట్టుకోవాలని, ఆపరేషన్ కగార్ అంటే? అంతిమ యుద్ధం అని గ్రహించి, ఆదివాసి ప్రజలపై జరుపుతున్న ఈ యుద్దాన్ని ఆపడానికి శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా ఒత్తిడి పెంచాలని పౌర సమాజానికి పిడిఎం చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. జమ్మూలో ఉగ్రదాడి జరిగిన, ఒక గంటన్నర తర్వాత భద్రతా దళాలు ఘటన స్థలానికి చేరుకున్నాయంటే? పర్యాటకుల పట్ల కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, మతం పేరు తెలుసుకొని కాల్పులు జరిపారని మీడియా ముందు చెప్పాలని ఒకపసిబిడ్డ తల్లిని పట్టుకుని స్థానిక బీజేపీకి చెందిన వ్యక్తి బెదిరించిన తీరు మానవత్వానికి, సభ్యసమాజానికే మాయ నిమచ్చ అని,అమాయక గిరిజన ప్రజల హక్కుల ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పపడడాన్ని కవి, రచయిత ఎస్.కె.మీరా ఖండించారు. 28 రకాల అపారమైన అటవీ ఖనిజ సంపదలను ఆదానీ, అంబానీ లాంటి బడాబాబుల దోపిడీకి కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల బూచిని చూపించి, ఆదునిక యుద్ధ పరికలతో ఆదివాసులను కాల్చి చంపుతున్నారని, ఉగ్రవాదం తన లక్ష్య సాధనకు అమాయక ప్రజలను పొట్టన పెట్టుకోవడాన్ని పీకేఎం జాన్ తీవ్రంగా మండిపడ్డారు.డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక విధానాలు కార్పొరేట్ల ప్రయోజనాలకోసం జరిగిన దాడులుగా భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, భహుజన రక్షణ సమితి జావేద్, విజయ్ శంకర్ అభివర్ణించారు. ఇప్పటిదాకా జరిగిన ఆదివాసి, మావోయిస్టు హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ చేపట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బుద్ధి జీవులు, మేదావులు ముందుకు తెచ్చిన శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ తన సంసిద్దతను వ్యక్తం చేసిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడ శాంతి చర్చలకు సిద్దపడాలని ఈ సందర్భంగా ఇఫ్టూ షేక్ షావలి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరియు దళిత సంక్షేమ భవన్ జేసుదాసు, వికలాంగుల సంఘం అంజినేయులు, ముస్లిం కమిటీ సైయద్, వహీద్, ఇఫ్టూ బడిగే వెంకటేష్ తదితరులు ఈ చర్చా గోష్టిలో పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ ఆల్ ఎంప్లాయిస్ జే ఏ సీ సిద్దిపేట జిల్లా కో చైర్మన్ దరిపల్లి నగేష్**

**మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట జిల్లా:**తెలంగాణ ఆల్ ఎంప్లాయిస్ సిద్ధిపేట జిల్లా జే ఏ సీ కో చైర్మన్ దరిపల్లి నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులందరిని ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆర్థిక వ్యవస్థ ఇబ్బంది ఉంది అని సాకుతో ఉద్యోగులకు అన్యాయం చేస్తుందని ఇప్పటివరకు ఒకటో తారీకు జీతం తప్ప ఏమి ఇవ్వలేదని గత ప్రభుత్వంలో డిక్లేర్ చేసి ఎన్నికల కోడ్ వలన ఆగినటువంటి డి ఎ మాత్రమే చెల్లించరని ఇంకా పెండింగ్ డి ఎ లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకటవ తారీకు జీతాలు ఇస్తున్నాము అని చెబుతూ ఉద్యోగులకు రావలసిన న్యాయమైన డి ఏ లను పెండింగ్లో ఉంచిందని అలాగే పెన్షనర్లకు రావాల్సిన టువంటి బకాయిలను చెల్లించాలని అలాగే మేనిఫెస్టోలో పెట్టి ఉద్యోగులందరి సమక్షంలో ఇచ్చిన సి పి ఎస్ రద్దు హామీని వెంటనే నెరవేర్చాలని ఓ పి ఎస్ ని అమలు చేయాలని తెలిపారు గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హెల్త్ కార్డుల విషయంలో జీవోను ఇంప్లిమెంట్ చేసి ప్రతి ఉద్యోగి కి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు చాలామంది ఉద్యోగులకు రిటైర్మెంట్ అయిన తర్వాత బెనిఫిట్స్ విషయంలో అన్ని బిల్లులను పెండింగ్లో ఉంచుతున్నారని రిటైర్డ్ ఉద్యోగులు బిల్లుల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు పిఆర్సి కమిటీ రిపోర్టు తెప్పించుకొని వెంటనే పిఆర్సి అమలయేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని కోరారు గత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించిందని ఇంకా మిగిలిపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగులను మరియు అధ్యాపకులకు క్రమబద్ధీకరించి వెట్టి చాకిరి బానిస బతుకులకు చరమ గీతం పాడాలని, అలాగే గత కొన్ని రోజులుగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, గెస్ట్ , ప్రొఫెసర్లు రోడ్లపైకి వచ్చి ధర్నా చేయడం జరుగుతుందని వారిని పిలిచి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు...అలాగే సిద్దిపేట జిల్లా ఆల్ ఎంప్లాయిస్ జేఏసీ కో చైర్మన్ గా నియమించిన టీ జీ ఈ జే ఏ సి చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్ గారికి మరియు టీ యన్ జీ ఓ ప్రధాన కార్యదర్శి విక్రం రెడ్డి గారికి , తెలంగాణ రాష్ట్ర ఆల్ ఎంప్లాయిస్ జే ఏ సి సెక్రేటరి మరియు తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కనక చంద్రం గారికి ధన్యవాదాలు తెలిపారు ఉద్యోగుల హక్కుల కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు...



# నిందితుల వద్దకే న్యాయమూర్తి.. ప్రజల ప్రశంసల వెల్లువ



**నిజామాబాద్, ఏప్రిల్ 29:** న్యాయం కోసం బాధితులు కోర్టులను ఆశ్రయిస్తుంటారు. కోర్టుల్లో ఎలాగైనా న్యాయం జరుగుతుందని వారు భావిస్తుంటారు. తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కుతారు. బాధితులైనా, నిందితులైనా కోర్టుకు రావాల్సిందే. నేరం రుజువైతే శిక్ష పడటం ఖాయం. కానీ ఓ కేసులో నిందితులుగా ఉన్న వారి వద్దకు న్యాయమూర్తి నడిచి వస్తే.. ఇది పెద్ద సంచలనమే అవుతుంది. ఇప్పుడు మనం చెప్పుకోబోయేది కూడా ఇలాంటి ఘటనే. నిజామాబాద్ జిల్లా భోదన్ కోర్టు (%దీశీస్త్రుఅ జశీబతీ%) ప్రాంగణంలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. తమ కోసం స్వయంగా న్యాయమూర్తే రావడంతో ఆ నిందితులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏం జరిగింది. కోర్టులో తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తి... నిందితుల వద్దకు రావడానికి కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ మండలం రాయకుర్కు చెందిన సాయమ్మ, గంగారాం అనే దంపతులపై కోడలు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి తరచూ ఆ దంపతులు కోర్టు హాజరవుతుండేవారు. అదే విధంగా రెండు రోజుల క్రితం కూడా ఆ వృద్ధ జంట కేసు నిమిత్తం భోదన్ కోర్టుకు వచ్చారు. అయితే వారు నడవలేని స్థితిలో ఆటోలో కోర్టు ప్రాంగణానికి వచ్చారు. ఇక్కడే అనూహ్య ఘటన చోటు చేసుకుంది.వృద్ధ దంపతులు నడవలేని స్థితిలో కోర్టుకు వచ్చిన విషయం జేఎఫ్సీఎం న్యాయమూర్తి సాయి శివ దృష్టికి వచ్చింది. దీంతో వారి పరిస్థితిని చూసి చలించిపోయిన సదరు న్యాయమూర్తి బెంచ్ వదిలి స్వయంగా వారి వద్దకు నడుచుకుంటూ వచ్చారు. కోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తి అలా తమ ముందుకు రావడంతో ఆ వృద్ధ దంపతులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. దంపతులు వద్దకు వచ్చిన జడ్జి.. కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతా విన్న న్యాయమూర్తి బాధితుల తప్పేమీ లేదని నిర్ధారించుకుని కేసును కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఆ వృద్ధ జంట పట్ల న్యాయమూర్తి వ్యవహరించిన తీరు పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ఇలా ఉంటే తప్పకుండా న్యాయమే గెలుస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా తమ వద్దకు స్వయంగా న్యాయమూర్తి రావడంతో వృద్ధ దంపతుల ఆనందం అంతా ఇంతా కాదు. తమ బాధను గుర్తించి.. తమ తప్పేమీ లేదని కేసును కొట్టివేయడంపై కూడా వారు హర్షం వ్యక్తం చేశారు.

# చరిత్రలో అతి పెద్ద ఆపరేషన్1000 మంది మావోయిస్టుల కోసం 24 వేల మంది జవాన్స్




**న్యూఢిల్లీ :పాకిస్తాన్:**మార్చి 31, 2026లోగా దేశంలో మావోయిజాన్ని లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా బలంగా అడుగులు ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టుల పతనమే లక్ష్యంగా జవాన్లు అరణ్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. తెలంగాణ– ఛత్తీష్ఘర్ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్టలో మావోయిస్టుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దాదాపు 24 వేల మంది జవాన్లు కర్రెగుట్టను చుట్టుముట్టారు. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతం మొత్తం జవాన్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం జవాన్లు వెతుకుతున్నారు.
లొంగిపోవాలని.. లేకపోతే ముప్పు తప్పదని గుట్టలో దాక్కున్న మావోయిస్టులకు ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. జవాన్లు కర్రెగుట్టలోని పలు మావోయిస్టుల స్థావరాలను కనిపెట్టారు. గత వారం రోజుల నుంచి మావోయిస్టులు, జవాన్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఏప్రిల్ 24వ తేదీన ముగ్గురు మహిళా మావోయిస్టులు చనిపోయారు. వారి బాడీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముగ్గురి కంటే ఎక్కువ మంది మావోయిస్టులు చనిపోయి ఉంటారని తెలుస్తోంది. భద్రతా దళాలు అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ముందుకు సాగుతున్నారు. మావోయిస్టులు, నక్సల్స్ ఉచ్చుల నుంచి తప్పించుకుని సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ తెలంగాణ స్టేట్ కమిటి ది పీపుల్స్ లిబరేషన్ గోరిల్లా ఆర్మీ బెటాలియన్ నెంబర్ వన్తో పాటు మిగిలిన మావోయిస్టుల గ్రూపుల్ని తుదముట్టించడమే లక్ష్యంగా ఈ సెర్చ్ ఆపరేషన్ సాగుతోంది. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలోని ఏరియా మొత్తం మావోయిస్టు ఫ్రీ జోన్ అయ్యే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగనుంది. ఈ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా కమాండో బెటాలియన్ ఫర్ రెసల్యూట్ యాక్షన్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్లకు చెందిన ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. ఐఈడీ పేలుళ్లు సంభవించటంతో వారికి గాయాలు అయ్యాయి. డీ హైడ్రేషన్ కారణంగా మరో ఆరుగురు జవాన్లు ఆస్పత్రి పాలయ్యారు. మావోయిస్టు కదలికలను గుర్తించేందుకు డ్రోన్లు

# రామ నామ స్మరణ మధురమైనది

**భక్తి భావానికి ప్రతీక.. హనుమాన్ దీక్ష**
**కాంగ్రెస్ సీనియర్ నేత గంప వేణుగోపాల్**
**స్థానిక మార్కండేయ గుడిలో హనుమాన్ మాల దీక్ష స్వాములకు పాలు, పండ్లు వితరణ**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :**రామనామ స్మరణ ఎంతో మధురమైనదని, భక్తి భావానికి ప్రతీకగా హనుమాన్ మాల దీక్ష నిలుస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత గంప వేణుగోపాల్ అన్నారు. మంగళవారం బురుజు వద్ద గల మార్కండేయ గుడిలో హనుమాన్ మాల ధారణ వేసిన స్వాములకు పాలు, పండ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణకు, నిబద్ధతకు మారుపేరుగా దీక్ష ఉంటుందని, ఒంటి పూట భోజనం వల్ల ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత కూడా సిద్ధిస్తుందన్నారు. అనంతరం హనుమాన్ స్వాములు గంప వేణును శాలువాతో సత్కరించారు. హనుమాన్ స్వాములు భజనలు చేస్తూ శ్రీరామున్ని, శ్రీరామదూత హనుమాన్ ను కీర్తించారు.

# లండన్‌లో తెలంగాణ విద్యార్థి మిస్సింగ్ కాపాడాలంటూ సీఎంకు రిక్వస్ట్

**లండన్ :**లండన్‌లో తెలంగాణకు చెందిన విద్యార్థి మిస్సింగ్ వ్యవహారం సర్వత్రా కలకలంగా మారింది. దీంతో తన కుమారుడిని వెతికించి, స్వదేశానికి రప్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్లకు చెందిన నల్ల అనురాగ్ రెడ్డి స్టూడెంట్ వీసాతో జనవరిలో లండన్‌కు వెళ్లారు. ఈ నెల 25వ తేదీన కార్డీఫ్ ప్రాంతానికి స్నేహితులతో కలిసి వెళ్లి అదృశ్యమైనట్టు అతని స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుమారుడు అదృశ్యం కావడంతో తల్లి హరిత, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలోనే తమ బిడ్డను వెతికి ఇండియాకు తీసుకురావాలని కోరుతూ అనురాగ్ రెడ్డి కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ తో లేఖ రాశారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కు ఆ వినతి పత్రాన్ని అందించారు. దీనిపై ప్రభుత్వం తరపున వెంటనే స్పందించిన ఆయన సీఎంఓ, జీఏడీ, ఎన్ఆర్ఐ అధికారులతో మాట్లాడారు.

# ఈసారి బాబునూ నమ్మని రైతులు మోడీకి కీలక డిమాండ్

**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం ఓవైపు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోడీని సైతం అమరావతి పనుల పునఃప్రారంభానికి ఆహ్వానించింది. వచ్చే నెల 2న ప్రధాని మోడీ అమరావతి రానున్నారు. అయితే అమరావతి పనులు పునఃప్రారంభం అవుతుండటంపై సంతోషంగా ఉన్న స్థానిక రైతులు.. మరో విషయంలో మాత్రం లోలోపల అసంతృప్తిగా ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం గతంలో ఎదురైన చేదు అనుభవాలే.అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసిన గత టీడీపీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ మాత్రం ఇవ్వలేదు. దీంతో ఆ తర్వాత టీడీపీ స్థానంలో వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి స్థానంలో మూడు రాజధానుల ఏర్పాటుకు సిద్ధమైంది. ఇందుకోసం రెండు చట్టాలు కూడా చేసి ఆ తర్వాత వాటిని వెనక్కి తీసుకుంది. టీడీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిపై గెజిట్ ఇవ్వలేదన్న విషయాన్ని అప్పటి వైసీపీ మంత్రులు, నేతలు పదే పదే ప్రస్తావించేవారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతి పనులు తిరిగి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఈ అంశమే వారిని కలవరపెడుతోంది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతి పనులు ప్రారంభించినా భవిష్యత్తులో మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే తిరిగి తమకు గత ప్రభుత్వ పరిస్థితులు పునరావృతం అవుతాయన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. అలా కాకుండా ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం అడ్డుకోలేదన్న భావన వారిలో నెలకొంది. దీంతో అమరావతి పనుల పునఃప్రారంభం కోసం వస్తున్న ప్రధాని మోడీ.. రాజధానిపై గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అలా అయితేనే భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా తమకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవని వారు చెప్తున్నారు. దీంతో సీఎం చంద్రబాబు ప్రధాని మోడీని పట్టుబట్టి అమరావతి రాజధానిపై గెజిట్ నోటిఫికేషన్ ఇప్పిస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## భగవద్గీత శ్లోకంతో
# స్మితా సబర్వాల్ సంచలన ట్వీట్

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న స్మిత సబర్వాల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసిన విషయం తెలిసిందే. స్మిత సబర్వాల్ ను రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది . ఇక స్మిత సబర్వాల్ స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ కు పర్యాటక శాఖ బాధ్యతలను అప్పగించింది.భగవద్గీత శ్లోకంతో స్మితా సబర్వాల్ పోస్ట్తాజాగా స్మిత సబర్వాల్ తన బదిలీ నేపథ్యంలో ఎక్స్ వేదికగా స్పందించారు. పర్యాటక శాఖలో తన పని చేసిన విధానాన్ని, నాలుగు నెలల కాలంలో తాను చేసిన కృషిని వెల్లడించారు. అయితే ఈ సందర్భంగా ఆమె భగవద్గీతలోని ఒక శ్లోకాన్ని ఉటంకిస్తూ తన పోస్టును ప్రారంభించారు.కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన అంటూ తన పోస్టును ప్రారంభించిన స్మిత సబర్వాల్ పర్యాటక శాఖలో నాలుగు నెలల కాలం పని చేసి, తన వంతుగా అత్యుత్తమ సేవలు అందించడానికి కృషి చేశానన్నారు. రాష్ట్రానికి మొట్టమొదటిసారిగా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 2025– 30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని, ఈ విధానం వల్ల రాష్ట్రంలో నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు.మిస్ వరల్డ్ పోటీల గురించి స్మితా సబర్వాల్పెట్టుబడులను ఆకర్షించడానికి బలమైన పునాదిగా ఈ పర్యాటక విధానం నిలుస్తుందని స్మిత సబర్వాల్ వెల్లడించారు.

## తెలంగాణాలో విచిత్ర
# వాతావరణం ఆ జిల్లాల్లో వానలు

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎండాకాలం ఎండలు మండిపోతాయి అని వాతావరణ శాఖ అధికారులు చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ సంవత్సరం ఎండాకాలంలో ప్రస్తుతం విచిత్ర వాతావరణ నెలకొంది. ఒకపక్క తీవ్రమైన ఎండలు మరొక పక్క అకాల వర్షాలతో తెలంగాణ ప్రజానీకం ఉక్కిరి బిక్కిరి అవుతుంది. చాలా జిల్లాలలో భానుడి ఉగ్రరూపం కనిపిస్తుంది.ఒకపక్క ఎండలు, మరోపక్క వానలుభరించలేని ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. వడగాలుల దెబ్బకు ప్రజలు అల్లాడుతున్నారు. పలువురు వృద్ధులు వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో అకస్మాత్తుగా కురుస్తున్న అకాలవర్షాలు కూడా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. మామిడి తోటలు కాపుకు వచ్చి పంట చేతికి వచ్చే సమయంలో వడగండ్ల వానలు కురుస్తూ ఉద్యాన పంటల సాగు చేస్తున్న రైతన్నలకు తీవ్ర దుఃఖాన్ని మిగులుస్తున్నాయి.ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో ఈరోజు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొన్నారు.ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, సిద్దిపేట